మనం
కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్
బుధవారం । 28 । జూన్ । 2023 । పేజీలు : 7



## ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలి

కలెక్టర్ హేమంత్ సహదేవరావు

2 లో



# గ్రూప్-4 పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలి

జగిత్యాల కలెక్టర్ యాస్మిన్ బాషా



2 లో

# బిఆర్ఎస్‌ది కేవలం హంగు ఆర్భాటమే

చేసిన అభివృద్ధి ఏమీ లేదు

మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్



కరీంనగర్, జూన్ 27 (మనం న్యూస్): రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వానిది కేవలం హంగూ ఆర్భాటమేనని, కెసిఆర్ హయాంలో చేసిన అభివృద్ధి శూన్యమని ఎఐసిసి సభ్యులు ,మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను నీరుగార్చుతున్నారని ఆరోపించారు. మంగళవారం ఆయన చారిత్రక ఎలగందుల ఖిల్లాను కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అప్పటి టూరిజం శాఖ మంత్రి చిరంజీవి ద్వారా ఈ జిల్లా ఖ్యాతిని పెంచాలనే ఉద్దేశ్యంతో పర్యాటకంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని ఎలగందుల ఖిల్లాలో ఐదు కోట్ల రూపాయల కేంద్ర పర్యాటక నిధులతో సౌండ్ అండ్ లైటింగ్ సిస్టం ప్రారంభించినట్లు తెలిపారు. కానీ హంగు ఆర్భాటాలతో అబద్ధాలు చెప్పే బిఆర్ఎస్ ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వంలో

మిగతా 2లో..

2 లో

# ఎన్నికల నిర్వహణకు అన్ని విధాల సిద్ధంగా ఉండాలి

కలెక్టర్ సంతోష్



# ఎన్నికల నిర్వహణకు అన్ని విధాల సిద్ధంగా ఉండాలి

## కలెక్టర్ సంతోష్

మంచిర్యాల, జూన్ 27 (మనం న్యూస్): ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా సిద్ధంగా ఉండాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లోని ఈవిఎం గోదామును ఎన్నికల అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు నిర్వహించినా పూర్తి స్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ.వి.ఎం, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వి.వి. పాట్ ల ప్రాథమిక స్థాయి పరిశీలనలో భాగంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఈ.వి.ఎం. గోదాము సి.సి. కెమెరా పర్యవేక్షణలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల డి.టి. శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌ది కేవలం హంగు, ఆర్భాటమే

మొదటి పేజీ తరువాయి..

ఏర్పాటు చేసిన ఈ అభివృద్ధి పనులను పర్యవేక్షించకపోవడంతో వ్యవస్థ పూర్తిగా నాశనం అయిపోయిందన్నారు. పునర్వ్యవస్థీకరణ, పునర్నిర్మాణం పేరుతో ప్రభుత్వ కట్టడాలను కూల్చుతూ ప్రజాధనాన్ని వృధా చేస్తున్న బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు ఇంతటి చారిత్రక నేపథ్యం ఉన్న ఎలగందుల ఖిల్లాను 9 సంవత్సరాలుగా ఏం అభివృద్ధి చేశారని ఆయన ప్రశ్నించారు. చారిత్రక ఎలగందుల ఖిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చేయడంలో స్థానిక పార్లమెంట్ సభ్యునికి, జిల్లా మంత్రికి సోయి లేదని పొన్నం విమర్శించారు. మంత్రి గంగుల కమలాకర్‌కు పరిసర ప్రాంతాల్లో నిర్మిస్తున్న ఫామ్ హౌస్ పై ఉన్న శ్రద్ధ ఖిల్లా అభివృద్ధిపై లేదని విమర్శించారు. ఇప్పటికైనా ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

## ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలి

కొమురంభీమ్ ఆసిఫాబాద్, జూన్ 26 (మనం న్యూస్): ఈ నెల 30వ తేదీన జిల్లాలో జరుగనున్న ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసే దిశగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం, జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ తో కలిసి జిల్లా అధికారులతో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 30న ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సముదాయం, జిల్లా పోలీసు కార్యాలయం ప్రారంభోత్సవం, కొమురం భీం, కొట్నాక భీమ్ రావు విగ్రహాల ఆవిష్కరణ, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం కార్యక్రమాలతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు ఉన్నందున శాఖల అధికారులు సమన్వయంతో పర్యటన విజయవంతం చేసే దిశగా కృషి చేయాలని తెలిపారు. అగ్నిమాపక శాఖ, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అంబులెన్స్, వాహనాలను సిద్ధంగా ఉంచాలని, సంబంధిత శాఖల అధికారులు ప్రవేశ పాసులు తీసుకుని జిల్లా అధికారులకు మధ్యాహ్న భోజన వసతి, ప్రముఖులకు అల్పాహారం, అవసరమైన ఏర్పాట్లు, ఆయా అధికారులకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. తాగునీరు సిద్ధంగా ఉంచాలని, ప్రముఖులకు స్వాగతం పలికే అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, ప్రముఖులకు కేటాయించిన గదులలో అవసరమైన ఏర్పాట్లను పర్యవేక్షించాలని సూచించారు. బహిరంగ సభ ఏర్పాట్లను సక్రమంగా నిర్వహించాలని, వాహనాల పార్కింగ్ ఇతర ఏర్పాట్లను చేపట్టాలని, ఎస్ పి ఎం లో విశ్రాంతి గదులు ఏర్పాటు చేయాలని తెలిపారు. సిఎం కెసిఆర్ పోడు పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నందున , జిల్లాలోని సిర్పూర్, ఆసిఫాబాద్ నియోజకవర్గాల వారీగా ఆరుగురు చొప్పున లబ్ధిదారులను ఎంపిక చేసి పట్టాలు అందించనున్నట్లు తెలిపారు. మీడియా పాసులు, ప్రొటోకాల్, ఆహ్వాన పత్రికల పంపిణీ కార్యక్రమాలను నిర్వహించాలని, విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పూలాలంకరణ ఏర్పాట్లపై ఉద్యానవన శాఖ అధికారులు బాధ్యత వహించాలని తెలిపారు. సమీకృత కలెక్టరేట్ భవనాన్ని పూలతో, విద్యుత్ కాంతులతో అందంగా అలంకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రాజేశ్వర్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-4 పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలి

## జగిత్యాల కలెక్టర్ యాస్మిన్ బాషా

జగిత్యాల, జూన్ 27 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న గ్రూప్ -4 పరీక్షను నిబంధనలకు అనుగుణంగా ప్రశాంతంగా నిర్వహించాలని, ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. జూలై ఒకటిన టిఎస్పిఎస్సి నిర్వహించే గ్రూప్ 4 పోటీ పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై మంగళవారం సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో లైజన్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గతంలో నిర్వహించిన గ్రూప్ 1 పరీక్ష ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. జూలై ఒకటిన రెండు పూటలు నిర్వహించే గ్రూప్ 4 పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలన్నారు. లైజన్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్ లు కేంద్రా లను పరిశీలించాలని, సీటింగ్, లైటింగ్, మరుగుదొడ్లు, తాగునీరు, సిసి కెమెరాలు వంటివి పరిశీలించాలని సూచించారు. వర్షా కాలం కారణంగా రూట్ లో ఇబ్బందులు తలెత్తకుండా, ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని ఆమె తెలిపారు. టిఎస్పిఎస్సి గైడ్ లైన్స్ ప్రతీ ఒక్కరు చదవాలని, నిబంధనలు పాటించాలని ఆదేశించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 73 కేంద్రాలలో 21,937 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. ప్రతీ కేంద్రంలో ఆశ, ఎఎన్ఎం లను, అవసరమైన మందులను సమకూర్చాలని కలెక్టర్ తెలిపారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా చూడాలని తెలిపారు. పరీక్ష రాసే అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు వెళ్లేందుకు రవాణాలో ఎలాంటి అంతరాయం కలుగకుండా అన్ని రూట్లలో పరీక్ష సమయానికి ముందే బస్సులను నడిపించాలని తెలిపారు. కేంద్రాలలో పారిశుధ్య పనులు మునిసిపల్, పంచాయతీ సిబ్బంది చే నిర్వహించాలని అన్నారు. మిషన్ భగీరథ నీటిని ఆయా కేంద్రాలకు సరఫరా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మహిళా అభ్యర్థులను మహిళా పోలీసు సిబ్బంది తనిఖీలు చేయడం జరుగుతుందని తెలిపారు. అదనపు కలెక్టర్ బిఎస్.లత మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 73 కేంద్రాలలో 21,937 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని, ఆయా కేంద్రాలకు కేటాయించిన అభ్యర్థులకు పరీక్ష రాసేందుకు సీటింగ్ ఏర్పాట్లు, సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఇన్విజిలేషన్ డ్యూటీ లు వేయాలని, కేంద్రాలలో మౌలిక సదుపాయాలు వంటి ఏర్పాట్లు చేయాలని అన్నారు. పరీక్ష రోజున ఉదయం 7.30 గంటలకే లైజన్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్ లు ఆయా కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు. నిర్ణీత సమయానికి అభ్యర్థులను కేంద్రం లోకి నిశిత పరిశీలన చేసి పంపించాలని, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు గాని, ఖరీదైన వస్తువులను కేంద్రంలోకి అనుమతించబోమని స్పష్టం చేశారు. ఆయా పరీక్ష కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ విధించడంతో పాటు, జిరాక్స్ కేంద్రాలను మూసి వేయడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల పరిధిలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. చీఫ్ సూపరింటెండెంట్ లు ఆయా కేంద్రాల్లో హాజరైన, ఆబ్సెంట్ అయిన అభ్యర్థుల వివరాలు తెలియజేయాలని అన్నారు. ఓఎంఆర్ షీట్ పై అభ్యర్థి వేలి ముద్రలు తీసుకోవాలని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఎలాంటి ఆభరణాలు ధరించకూడదని, చెప్పులు మాత్రమే ధరించాలని తెలిపారు. అందరి సహకారంతో పరీక్షను ప్రశాంతంగా నిర్వహించాలని తెలిపారు. ఆర్డీఓ వినోద్ కుమార్ మాట్లాడుతూ, లైజన్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్ లు సమన్వయం చేసుకుంటూ పరీక్షను ప్రశాంతంగా నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో డిఎస్పీలు ప్రకాష్, రవీందర్ కుమార్, వివిధ విద్యా సంస్థల ప్రిన్సిపాళ్లు, లైజన్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్ లు, ఫ్లైయింగ్ స్క్వాడ్ లు, తదితరులు పాల్గొన్నారు.



## మొబైల్ మెడికేర్ యూనిట్ వాహనాన్ని ప్రారంభించిన కలెక్టర్

కరీంనగర్, జూన్ 27 (మనం న్యూస్): ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కరీంనగర్ జిల్లా బ్రాంచి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొబైల్ మెడికేర్ యూనిట్ వాహనాన్ని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ మంగళవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పి. కేశవ రెడ్డి , సెక్రటరీ ఊట్కూరి రాధాకృష్ణ రెడ్డి , ట్రెజరర్ పి.శ్రీహరి రెడ్డి, సభ్యులు సాన వేణు, జి.ఓంకార్, ఇంజనీర్ కోల అన్నా రెడ్డి , మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎంఎల్ఎన్.రెడ్డి , చరణ్ సాయి, రెడ్ క్రాస్ కో-ఆర్డినేటర్ ఊట్కూరి యస్వంత్ రెడ్డి , మొబైల్ మెడికేర్ యూనిట్ సిబ్బంది, ఇండియన్ రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పంటల సంరక్షణపై అవగాహనా సదస్సు

జమ్మికుంట, జూన్ 27 (మనం న్యూస్): హాంకాంగ్ దేశానికి చెందిన విల్లోవుడ్ కెమికల్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో మంగళవారం జమ్మికుంటలో వరి పత్తి పంటలో వచ్చే చీడపీడల గురించి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త వెంకటేశ్వర్లు నేతృత్వంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ జితేంద్రమోహన్ మాట్లాడుతూ వరిలో వచ్చు మొగి పురుగు, కాండంతో పురుగుకు తమ కంపెనీ సొంతంగా తయారుచేసిన పేటెంట్ ఉన్న ఎక్సోటికా గుళికలు చాలా అద్భుతంగా పనిచేస్తాయని, అలానే బ్యాక్టీరియా ఎండు తెగులు పాము పొడ తెగులుకు వాల్ ఎక్స్ట్రా చాలా అద్భుతంగా పనిచేస్తాయి అని చెప్పారు. కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ పరీక్షిత్ ముంద్రా మాట్లాడుతూ తన కంపెనీ కొత్త సాంకేతిక పరిజ్ఞానంతో 8వ తరానికి చెందిన బ్రాండ్ దుబ్బ గుళికలు వరిలో దుబ్బు అధిక పిలకలు రావడానికి దోహదం చేస్తాయని చెప్పారు. కంపెనీ చీఫ్ ఫైనాన్స్ ఆఫీసర్ నీరజ్ ముంద్రా మాట్లాడుతూ కొత్త ఉత్పాదనలను తయారు చేయడం కోసము సరికొత్త





సాంకేతిక పరిజ్ఞానంతో పూర్తి ఆటోమేషన్ టెక్నాలజీతో గుజరాత్ లోని దహేజ్ ప్రాంతంలో ఒక ఫ్యాక్టరీ నెలకొల్పినట్లు తెలిపారు. అలాగే వచ్చే ఐదు సంవత్సరాలలో వ్యవసాయం రంగంలో అధిక పెట్టుబడులు పెట్టడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. కంపెనీ డైరెక్టర్ హితేష్ బగ్గ మాట్లాడుతూ గుజరాత్ లోని వడోదరలో రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేశామని అక్కడ నిష్ణాతులైన శాస్త్రవేత్తలు భారతీయ రైతు సోదరులకు కొత్త సాంకేతిక పరిజ్ఞానంతో ప్రయోగాలు చేసే కొత్త ఉత్పాదనను కనుక్కోనున్నట్లు చెప్పారు. కంపెనీ సౌత్ ఇండియా బిజినెస్ హెడ్ మైత్రి కుమార్ మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో దాదాపు పదివేల మంది పంపిణీదారులతో దాదాపు 5 లక్షల మంది రైతులకు నాణ్యమైన సస్యరక్షణ మందులను పంపిణీ చేశామని తమ కంపెనీ చాలా తక్కువ సమయంలో రైతు సోదరుల అభిమానం చూరగొందన్నారు. కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నేల ఆరోగ్యము నేల సారాన్ని కాపాడుకోవాలని చెప్పారు. ఈ సదస్సులో మార్కెటింగ్ హెడ్ పొన్నం సురేష్, జోనల్ మేనేజర్ సురేష్ గౌడ్ డిస్ట్రిబ్యూటర్ కోటేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

## చేమగడ్డల మాలల అలంకరణలో
# శ్రీదుర్గాభవానీ అమ్మవారు



కరీంనగర్, జూన్ 27 (మనం న్యూస్)ః కరీంనగర్ మండలం నగునూర్ లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో ఆలయ ధర్మాధికారి పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆషాడమాసం శాఖాంబరీ ఉత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీదుర్గాభవానీ అమ్మవారిని చామగడ్డల మాలలతో అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు అమ్మవారికి విశేష హారతులిచ్చి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మన్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటి సభ్యులతోపాటు భక్తులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో గడప గడపకు బిజెపి



కరీంనగర్, జూన్ 27 (మనం న్యూస్)ః నరేంద్ర మోడీ తొమ్మిది సంవత్సరాల పాలన పూర్తయిన సందర్భంగా బిజెపి చేపడుతోన్న మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా మంగళవారం విద్యానగర్ లోని వినాయక నగర్ లో మంగళవారం గడప గడపకు బిజెపి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధాన నరేంద్ర మోడీ తమ తొమ్మిది సంవత్సరాల సేవా, సుపరిపాలన, పేదల సంక్షేమం, గురించి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గడపగడపకు తిరిగి ప్రజలకు వివరిస్తూ, ప్రధాని మోడీకి మద్ధతుగా మిస్సిడ్ కాల్ ఇప్పించారు. కాలనీలోని ముఖ్యులను కలిసి పరిపాలన, పథకాలు వివరిస్తూ డైరీలను పంపిణీ చేసి, ప్రధానికి మద్దతు తెలుపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జోన్ అధ్యక్షులు నరహరి లక్ష్మారెడ్డి, పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు, శక్తి కేంద్రం ఇంచార్జి, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధర్మారం వెంకటస్వామి, బూత్ సభ్యుడు పెద్ది కొమురయ్య పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధి
# ప్రవీణ్‌రెడ్డికి కనిపించడం లేదా..?

- అభివృద్ధి, సంక్షేమంపై బహిరంగ చర్చకు సిద్ధమా..?
- ఎన్ని ఎత్తులు వేసినా వొడితెల హ్యాట్రిక్ ఖాయం
: బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణారావు



చిగురుమామిడి, జూన్ 27 (మనం న్యూస్)ః బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హుస్నాబాద్ నియోజకవర్గంలో జరగుతోన్న అభివృద్ధి, అమలవుతోన్న సంక్షేమ పథకాలు మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డికి కనిపించడం లేదని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జివి.రామకృష్ణారావు అన్నారు. ప్రవీణ్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో చేసిన అభివృద్ధి, సతీష్‌కుమార్ హయాంలో జరుగుతోన్న అభివృద్ధిపై చర్చకు సిద్ధం కావాలని సవాల్ విసిరారు. మంగళవారం చిగురుమామిడి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన అనంతరమే ప్రతీ పల్లె అభివృద్ధి పథాన కొనసాగుతోందని, హుస్నాబాద్ నియోజకవర్గంలో అన్ని ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేస్తూ ఎమ్మెల్యే సతీష్‌కుమార్ ముందుకు సాగుతున్నారన్నారు. సతీష్‌కుమార్‌ను స్థానికేతరుడని వ్యాఖ్యానించిన ప్రవీణ్‌రెడ్డి రాజకీయ అవగాహన లేకుండా వ్యవహరిస్తున్నారని, భారతదేశ పౌరునిగా ఎవరికైనా పోటీ చేసే హక్కుంటుందని, కాంగ్రెస్ అగ్రనాయకులు ఢిల్లీ నుంచి వచ్చి తెలంగాణలో పోటీ చేసిన విషయాన్ని ఆయన గుర్తుంచుకోవాలని సూచించారు. బిఆర్ఎస్‌కు ప్రజల్లో పెరుగుతున్న మద్ధతు, అదే సమయంలో కాంగ్రెస్‌కు పడిపోతున్న గ్రాఫ్‌ను చూసి తట్టుకోలేని కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా, ఎంత దుష్ప్రచారం చేసినా రాబోయే ఎన్నికల్లో ప్రజల మద్ధతుతో సతీష్‌కుమార్ ముచ్చటగా మూడో సారి ఘన విజయం సాధిస్తారని రామకృష్ణారావు ఆశాభావం వ్యక్తం చేశారు. ఒకప్పుడు ఎడారిగా ఉన్న హుస్నాబాద్ ప్రాంతంలో ప్రాజెక్టుల ద్వారా చెరువులు, కుంటలను నింపి గ్రామాలను సస్యశ్యామలం చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని గ్రామాలకు వరద కాలువల ద్వారా సేద్యానికి నీరు అందిస్తున్నట్లు, గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేయడంతో పాటు మిగతా ప్రాంతాలకు సాగునీరు త్వర గతిన రైతులకు అందించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తె లిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, ఎంపిపి కొత్త వినీత, జెడ్పిటిసి సభ్యులు గీకురు రవీందర్, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణ రెడ్డి, రైతు సంఘం జిల్లా బాధ్యులు సాంబారి కొమురయ్య, బిఆర్ఎస్ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు బెజ్జంకి లక్ష్మణ్, సన్నీల్ల వెంకటేశం, సుద్దాల ప్రవీణ్, బోయిని శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మామిడి అంజయ్య, వివిధ గ్రామాల పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఇంటింటికి బిజెపి కరపత్రాల పంపిణీ

రామడుగు, జూన్ 27 (మనం న్యూస్ )ః మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం 9 సంవత్సరాల్లో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ చొప్పదండి నియోజకవర్గంలోని రామడుగు మండల కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటికి కరపత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి సుద్దాల దేవయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపడుతోన్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు జిట్టవెని అంజిబాబు, కట్ట రవీందర్, మదం ఎల్లయ్య, బిజెవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎడవెల్లి రాము, బిజెపి మండల ఉధ్యక్షులు కారుపాకల అంజిబాబు, బిజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి లక్ష్మణ్, మండల్ సోషల్ మీడియా కన్వీనర్ మాడిశెట్టి జయంత్, బూత్ అధ్యక్షులు సింగసాని మల్లేశం, లోకోజి భరత్, మామిడి రాజు, ముని, శ్రీసాయి, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పేర్కొన్న లాభాలను వెంటనే కార్మికులకు పంచాలి

## సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి

మందమర్రి, జూన్ 27 (మనం న్యూస్)ః మంచిర్యాల సభలో ముఖ్యమంత్రి కెసిఆర్ పేర్కొన్న విధంగా సింగరేణికి వచ్చిన లాభాల్లో ఏడు వందల కోట్ల రూపాయలను వెంటనే కార్మికులకు పంచాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం కెకె-5 గనిలో పిట్ సెక్రటరీ సంకే వెంకటేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చెప్పిన ప్రకారం సింగరేణి యాజమాన్యం కార్మికులకు లాభాలను పంపిణీ చేయాలన్నారు. సింగరేణి లో ఎన్నికలు వాయిదా పడినందున అన్ని యూనియన్లతో మైన్స్ సేఫ్టీ స్ట్రక్చర్స్ కమిటీ సమావేశాలు నిర్వహించి కార్మిక సమస్యలను పరిష్కరించాలని అంతే కాకుండా పెండింగ్లో ఉన్న లేబర్ కమిషనర్ వద్ద ఒప్పందాలు చేసిన మారు పేర్ల మైనింగ్ స్టాప్ సూటబుల్ జాబు ఇతర పెండింగ్ డిమాండ్లపై సర్క్యులర్లు విడుదల చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కోలిండియాలోని వాటాలు అమ్ముతుంటే సిఐటియు నేతృత్వంలో లేఖ రాసి వ్యతిరేకించామని, మిగిలిన యూనియన్‌లు మాత్రం స్పందించలేదన్నారు. బొగ్గు రంగాన్ని బిజెపి



ప్రభుత్వం నిర్వీర్యం చేసే విధంగా ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. వేలం పాటను అన్ని కార్మిక సంఘాలు అందరు వ్యతిరేకించాలని కోరారు. 190/240 మస్టర్లు చేసిన బదిలీ వర్కర్లకు వెంటనే జనరల్ మజ్దూర్ ఇవ్వాలన్నారు. మందమర్రిలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల యాజమాన్య అనుకూల వైఖరి వల్లనే కార్మికులకు నష్టం చేస్తున్నారన్నారు విమర్శించారు. త్వరలో ఆదాయ పన్ను రిటరన్స్ చేయాల్సిన పత్రాలను యాజమాన్యం ఇస్తదని దానిలో ఫామ్ 12ఆ తీసుకొని చూస్తే వాటర్ ను ఆదాయంగా చూపెడుతూ రెంట్ వాటర్ ఎలక్ట్రిసిటీ పేరుపై ఎంత పన్ను పడుతుందో కార్మికులు గమనించాలని అందుకే ఎవరికోట వారికే ఇవ్వాలని దీనిపై కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇస్తూ సిఐటియుగా పోరాటం చేస్తున్నామని తెలిపారు.

ఇఖిఖ నిధులను తెలంగాణ అభివృద్ధిలో భాగంగా ఖర్చు పెడుతున్న యాజమాన్యం కార్మికుల క్వార్టర్లు రోడ్లు కాలువలు వంటి వాటిపై కూడా ఖర్చు చేసి బాగు చేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్ వెంకట్ స్వామి మల్లి రాజేందర్ ఉపాధ్యక్షులు వడ్లకొండ. ఐలయ్య,అలవల.సంజీవ్ ఆర్గనైజర్లు భేతి.భరత్, కె.శ్రీనివాస్,శ్రీధర్, వడ్లకొండ.శివ, చైతన్య రెడ్డి, కల్వల.శ్రీనివాసు కార్మికులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల పట్టణ టిడిపి నూతన కమిటీ



సిరిసిల్ల టౌన్, జూన్ 27 (మనం న్యూస్)ః తెలుగుదేశం పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి ఆవునూరి దయాకర్ రావు అధ్యక్షతన సోమవారం పట్టణ టిడిపి, దాని అనుబంధ సంఘాల నూతన కమిటీ అధ్యక్షులను నియమించారు. ఈ సందర్భంగా టిడిపి పట్టణ అధ్యక్షులుగా తీగల శేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఆయూబ్ ఖాన్, ఉపాధ్యక్షులుగా రంగు శేషాచలంగౌడ్, ఇరుకుల్ల భాస్కర్, మ్యాన వెంకటేశం, జెట్టి కొమురయ్య, కోశాధికారి మోతె స్నేహారెడ్డి, కార్యదర్శులుగా బింగి వెంకటేశం, జహరోద్దీన్, బత్తిని తిరుపతిగౌడ్, బండారి నారాయణ, సహాయ కార్యదర్శులుగా ధర్నామ్ వెంకట్రాజం, గుజ్జే అశోక్, నల్ల నరేష్, ఆడెపు సత్తయ్య, అధికార ప్రతినిధి వావిలాల సుధాకర్, బాలసాని లక్ష్మణ్, ప్రచార కార్యదర్శి గుండేటి రాజేశం, కార్యవర్గ సభ్యులు సమ్మెట రవీందర్, పిస్క మల్లేశం, పండుగ స్వామి, నభిఖాన్, శెట్టిపెల్లి కృష్ణలను నియమించారు. అలాగే పట్టణ మైనార్టీ అధ్యక్షులుగా సలీం, బిసి సెల్ అధ్యక్షులుగా బింగి వెంకటేశం, చేనేత విభాగం అధ్యక్షులుగా ఆడెపు సత్తయ్యలను నియమించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి దామెర సత్యం, రాష్ట్ర సీనియర్ నాయకులు దుమలా సత్యనారాయణ, మాలోత్ సూర్యనాయక్, చెట్కూరి నారాయణ గౌడ్, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు మోతె రాజిరెడ్డి పాల్గొన్నారు.

## పోడు భూముల సమస్య పరిష్కరించాలి

### జడ్పీ చైర్పర్సన్‌ను కలిసిన గిరిజనులు



సిరిసిల్ల, జూన్ 27 (మనం న్యూస్)ః రాజన్న సిరిసిల్ల జిల్లాలో పోడు భూముల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ కోనరావుపేట మండలానికి చెందిన గిరిజనులు మంగళవారం జడ్పీ చైర్పర్సన్ న్యాలకొండ అరుణను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోడు భూముల పట్టాల పంపిణీ సందర్భంగా అందరికీ న్యాయం చేయాలని కోరారు. పోడు భూముల పట్టాల పంపిణీ కోసం గతంలో సర్వే నిర్వహించి జై సేవాలాల్ తండాలో 112 మంది గిరిజనుల్లో కేవలం 66 మందికి మాత్రమే పట్టాలు మంజూరు చేశారని, మిగిలిన వారికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు ,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్‌లపై చర్యలు తీసుకోవాలి



రామగిరి,జూన్ 27 మనం న్యూస్ ః రామగిరి మండలం ఆర్జీ-3 సెంటీనరీ కాలనీలోని నర్సరీ కార్మికులకు వేతనాలు ఇవ్వకుండా కాంట్రాక్టర్లు ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండల బిజెపి నాయకులు మండిపడ్డారు. ఈ మేరకు కార్మికులకు మద్దతు పలికిన అనంతరం మీడియాతో మాట్లాడారు. కాంట్రాక్టర్లు ఆర్థిక దోపిడీ చేస్తున్నప్పటికీ సింగరేణి యాజమాన్యం పట్టించుకోకపోవడం అమానుషం అని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# స్వీయ రక్షణ పద్ధతులపై విద్యార్థినులకు శిక్షణ

రాజన్న సిరిసిల్ల, జూన్ 27 (మనం న్యూస్)ః సిరిసిల్ల పట్టణంలోని గీతానగర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఆపరేషన్ జ్వాల సందర్భంగా కళాశాల విద్యార్థినులకు సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్ శిక్షణ శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళలు, విద్యార్థినులు స్వీయ రక్షణ విధానాలు నేర్చుకోవడం ద్వారా ఆపద సమయాల్లో తమను తాము రక్షించుకోవచ్చన్నారు. మహిళలు, విద్యార్థినులు ఆపద సమయంలో ఇతరుల నుండి తమను తాము రక్షించుకొనేందుకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని 113 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థినులకు సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్ పై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఇక పై జిల్లాలోని 113 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో మూడు నెలల పాటు సెల్ఫ్ డిఫెన్స్ పై అనుభవం కలిగిన శిక్షకులచే శిక్షణ ఇస్తున్నామన్నారు. మొదటగా సిరిసిల్ల, వేములవాడలో ఐదు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 10 రోజుల పాటు ఈ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. కేవలం ఆకతాయిల బారి నుండే కాకుండా చైన్ స్నాచింగ్, మహిళలపై లైంగిక దాడులు జరిగే క్రమంలో వారిని సమర్థవంతంగా తిప్పికొట్టడం లాంటి టెక్నిక్స్ నేర్పించడం కోసమే ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు అఖిల్ మహజన్ తెలిపారు. మహిళలు, విద్యార్థినుల భద్రత, వారి రక్షణ కోసం పోలీసు బృందాలు నిరంతరం పని చేస్తున్నాయని తెలిపారు. షీటీమ్ పోలీసులు జన సంచారం అధికంగా ఉండే ప్రాంతాలు, బస్ స్టాండ్స్, తదితర ప్రాంతాలలో సివిల్ దుస్తులతో సంచరిస్తూ ఆకతాయిల బారి నుండి రక్షణ కల్పించే విధంగా పని చేస్తున్నారని తెలిపారు. మహిళలూ విద్యార్థినులు ఏలాంటి వేధింపులకు గురైన నిర్భయంగా ముందుకు వచ్చి జిల్లా షీ టీమ్‌కు గాని డయల్ 100కు సమాచారం అందించి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్, సిఐలు అనిల్ కుమార్, ఉపేందర్, ప్రధానోపాధ్యాయులు బాగ్యారేఖ, జీసిడిఓ పద్మజ, ఎస్ఐ శ్రీకాంత్, రమేష్, రాజు, కరాటే మాస్టర్ మన్నాన్, పోలీస్ సిబ్బంది,విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఘనంగా సీనియర్ న్యాయవాది ప్రసాద్ జన్మదిన వేడుకలు



కరీంనగర్, జూన్ 27 (మనం న్యూస్)ః ప్రముఖ సీనియర్ న్యాయవాది నరెందుల ప్రసాద్ జన్మదిన వేడుకలు మంగళవారం కరీంనగర్ బార్ అసోషియేషన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిపి కనుకుల సంజీవరెడ్డి , వైస్ ప్రెసిడెంట్ వాల మహేందర్ రావు, న్యాయవాదులు కుడాలి శ్రీధర్, రఘువీర్, సతీష్, సిహెచ్. కిరణ్ కుమార్, సత్యనారాయణ చారి, తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## సేవా భవన్ పరిసరాలలో స్వచ్ఛత పక్షత్సవాలు




రామగిరి,జూన్ 27 మనం న్యూస్ ః సింగరేణి వ్యాప్తంగా స్వచ్ఛత పక్షోత్సవాలు జరుగుతున్నాయి. వివిధ కాలనీలు,కామణ్ స్థలాలను చెత్త తొలగించి శుభ్రం చేయడం జరుగుతుందని,దీనిలో భాగంగా సెంటనరీకాలనీ జోన్-2 గల సేవాభవన్‌లో పరిసరాలను శుభ్రం చేయడం జరిగిందన్నారు. ఇంటిని చూసి ఇల్లాలిని చూడు అన్నట్లే మనం ఇంటితో పాటు ఇంటి బయటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్లాస్టిక్ కవర్లను వాడరాదని,చెత్తను డస్ట్ బిన్‌లలోనే వేయాలి అని వారన్నారు. ఈ కార్యక్రమంలో సేవా సభ్యులు,కాలనీ మహిళలు,సింగరేణి సేవాసమితి శిక్షకులు లక్ష్మి,సుశీల,చైతన్య,ఆశ్వని,నందిని మొదలైన మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరితో పాటు డివైపియం కె.మారుతి,సివిల్ సూపర్వైజర్ పాషా,సేనిటరీ ఇన్స్పెక్టర్ రామాంజనేయులు,సివిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## 'మేరా బూత్.. సబ్ సే మజ్‌బూత్'ను వీక్షించిన నాయకులు



చిగురుమామిడి, జూన్ 27 (మనం న్యూస్)ః మేరా బూత్ సబ్ సే మజ్బూత్ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం నిర్వహించిన కార్యక్రమాన్ని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, బిజెపి నాయకులతో కలిసి చిగురుమామిడి మండల కేంద్రంలో వీక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు, చిగురుమామిడి మండల ఇంచార్జి సాయిని మల్లేశం, మండల ప్రధాన కార్యదర్శి పైడిపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బుదార్థి మహేందర్, బిజెపి నాయకులు వంగర మల్లేశం, పొన్నం శ్రీనివాస్, పన్యాల శ్రీధర్ రెడ్డి, బిజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి దాసరి హరికృష్ణ, బూత్ అధ్యక్షులు దొంత కరుణాకర్, పెసరి హరీష్, బందరిపల్లీ రాజమల్లు, మల్లం సతీష్, కాసవెని ఓదెలు, పొన్నం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలి

### బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జగన్



వెల్గటూర్, జూన్ 27(మనం న్యూస్): ప్రభుత్వానికి పార్టీకి మధ్య వారధిగా పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని మండల బిఆర్ఎస్ అధ్యక్షులు సింహాచలం జగన్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని శానబండ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను గడప గడపకు తీసుకెళ్లి పార్టీని మరింత బలోపేతం చేయాలని, ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గాదం భాస్కర్, సర్పంచ్ బిట్కు పద్మ శ్రీహరి, ముస్కు దేవేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ బొమ్మకంటి వెంకటమ్మ, మాజీ సర్పంచ్ రాంరెడ్డి బుచ్చిరెడ్డి ,మహిళా అధ్యక్షురాలు బిట్టుకు శిరీష, కడారి సత్తయ్య, బొమ్మకంటి కమలాకర్, బద్రి బిట్టు, శ్రీనివాస్, గాధం నరేష్, కొమురయ్య, సృజన్, బీమరాజు, మల్లమ్మ, లత, శంకరమ్మ, తిరుపతి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైని మార్యదపూర్వకంగా కలిసిన గ్రామ సర్పంచ్,ఉపసర్పంచ్



సుల్తానాబాద్,జూన్ 27 మనం న్యూస్ ః సుల్తానాబాద్ ఎస్సైగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై విజేందర్‌ను సుల్తానాబాద్ మండలంలోని కొదురుపాక గ్రామసర్పంచ్ సాగర్‌రావు,నారాయణపూర్ గ్రామ ఉపసర్పంచ్ రామారావులు మంగళవారం మార్యదపూర్వకంగా కలిసి స్వాగతం పలికి,శాలువాతో సత్కరించారు.

## పదవీ విరమణ పొందనున్న జీఎం (పిఅండ్పి)కి ఆత్మీయ సన్మానం



రామగిరి,జూన్ 27 మనం న్యూస్ ః సింగరేణి సంస్థలో జనరల్ మేనేజర్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్గా నిధులు నిర్వహిస్తున్న కే.కొండయ్య పదవి విరమణ జూన్ 30 న పొందనున్నారు. వీరిని మంగవారము జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరం నందు జరిగిన కార్యక్రమంలో ఆర్జీ-3 జిఎం ఎన్.సుధాకర్ రావు, ఏపిఏ ఇంచార్జి జీఎం డి.బైద్యలతో పాటు ఇతర అధికారులు, పుష్పగుచ్చాన్ని అందజేసి,శాలువాతో సత్కరించి ,జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిఎంలు మాట్లాడుతూ పలు పదవుల్లో సుమారు 40 సంవత్సరాలు సింగరేణి సంస్థలో విధులు నిర్వహించి,స్నేహపూర్వకంగా అందరి మన్ననలు పొందిన జీఎం కే.కొండయ్య చేసిన పనులను గుర్తు చేస్తూ కొనియాడారు. అదేవిధంగా అతను చేసిన పనులను పలువురు అధికారులు కొనియాడారు. పదవి విరమణ అనంతరం వారి శేషజీవితం అష్టైశ్వర్యాలతో, అయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్లు పి.ఎలీషా,సీతారామం,ఎస్ వో టూ జి ఎం జి.రఘుపతి,ప్రాజెక్ట్ అధికారులు ఎన్.రాధాకృష్ణా, ఎం.నరేందర్,ఎన్.రమేష్,ఏరియా సర్వే అధికారి జైనులబద్దిన్, ఏరియా రక్షణ అధికారి సిహెచ్ వెంకట రమణ,డిజిఎం ఐఈడి కే.చంద్రశేఖర్,పర్సనల్ డిజిఎం విలాస్ శ్రీనివాస్, పొద్దార్,డిజిఎం ఫారెస్ట్ బి.కర్ణ,సీనియర్ ఎస్టేట్స్ అధికారి కే.ఐలయ్య,క్వాలిటీ అధికారి బివి సత్యనారాయణ,సీనియర్ సెక్యూరిటీ అధికారి ఈ.లక్ష్మీనారాయణ,పర్చేజ్ అధికారి ఈ.నాగేశ్వర్రావు,ఐటి ఆర్.రాజేశ్వరిలతో పాటు ఇతర విభాగాల అధిపతులు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## కౌషిక్ రెడ్డి దిష్టిబొమ్మకు శవయాత్ర



కోరుట్ల, జూన్ 27 (మనం న్యూస్)ః ముదిరాజ్ జర్నలిస్ట్ అజయ్ పై అన్యాయంగా దాడి చేయడమే కాకుండా యావత్ ముదిరాజ్ జాతిని అవమానపరిచే విధంగా వ్యాఖ్యలు చేశారని నిరసిస్తూ కోరుట్ల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మకు శవయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలాపూర్ రోడ్డు లోని పెద్దమ్మ ఆలయం నుండి కార్గిల్ చౌక్ మీదుగా బస్టాండ్ అంబేద్కర్ చౌరస్తా నుండి మళ్ళీ కార్గిల్ చౌక్ వరకు శవయాత్రను నిర్వహించి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ ముదిరాజ్ల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడమే కాకుండా అజయ్పై దాడి చేసిన కౌషిక్ రెడ్డి తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాబోయే ఎన్నికల్లో ముదిరాజుల సత్తా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. అనంతరం కోరుట్ల పోలీస్ స్టేషన్ లో ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి పై కేసు నమోదు చేయాలని కోరుతూ సిఐ ప్రవీణ్ కుమార్ కు ఫిర్యాదు అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది బోయిని సత్యనారాయణ ముదిరాజ్, ముదిరాజ్ మండల సమైక్య సంఘం అధ్యక్షులు ఉరుమడ్ల శ్రీనివాస్ ముదిరాజ్, జగిత్యాల ముదిరాజ్ యువజన విభాగం అధ్యక్షులు ఉరుమడ్ల చరణ్ ముదిరాజ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఎడ్ల రమేష్,, కళాల భూమ సాయిలు,, దానవేణి శ్రీనివాస్, పాతర్ల నరసయ్య,, చొప్పరి లక్ష్మణ్,, వెంకట్ రెడ్డి రాజు, భూమి వినోద్, పంది రంజిత్, రాజు, పిట్టల శ్రీనివాస్ శంకరయ్య, వెంకటి, గంగాధర్, అనిల్, మధు, మహేష్, రాజేందర్, నరసయ్య, రమేష్, మహేష్, గంగన్న, శ్రీధర్, వెంకటేశం, వెంకట్, రాములు, సురేష్, శ్రీనివాస్, రమేష్, ఆది, రంజిత్, మహేష్ ,ధనరాజ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లికి నిరాకరించాడని ఇంటిముందు న్యాయపోరాటం

**ప్రియురాలికి తెలియకుండానే అమ్మాయితో ఎంగేజ్మెంట్**

**పెళ్లి చేసుకుంటానని మోసం చేసిన పంచాయతీ కార్యదర్శి**

**ఇంటి ముందు యువతి బైఠాయింపు**



సుల్తానాబాద్,జూన్ 27 మనం న్యూస్ ః పెళ్లి చేసుకకుంటానని మోసం చేశాడంటూ యువతి చిన్నబొంకూర్ గ్రామానికి చెందిన ఆర్నకొండ శంకర్ వృత్తి రీత్యా అంతర్గాం జూనియర్ కార్యదర్శులు విధులు నిర్వహించే వ్యక్తి ఇంటి ముందు మహిళలు అందరితో కలిసి తనకు న్యాయం చేయాలని బయటాయించింది. నర్సింగాపూర్ పత్తిపాక గ్రామానికి చెందిన బాధితురాలు సరిత మాట్లాడుతూ 10 సంవత్సరాల క్రితం పరిచయం అయిన శంకర్ ఉద్యోగం రాగానే పెళ్లి చేసుకుంటానని నమ్మించి తీర వేరే అమ్మాయితో వివాహాన్ని నిశ్చయం చేసుకొని ఎంగేజ్మెంట్ కూడా చేసుకున్నట్లు వివరించింది. కుల పెద్ద మనుషుల సమక్షంలో మాట్లాడగా శంకర్ సరితతో ఏమి సంబంధం లేదంటూ మాట్లాడడంతో యువతీ కార్యదర్శి శంకర్



ఇంటి ముందు మహిళలు అందరితో కలిసి కంటతడి పెట్టి జరిగిన మోసాన్ని మీడియా ముందు వివరించారు. ఎప్పటికైనా అర్నకొండ శంకర్తోనే తన జీవితం ముడిపడి ఉన్నదని యువతి ఉద్వేగంతో తన గోడును వెల్లబోస్కుంది.ఎస్సై వినీత సంఘటన స్థలానికి చేరుకొని ఇరువురిని పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై విజయేందర్ మాట్లాడుతూ ఆర్నకొండ శంకర్ పై గతంలోనే ధర్మారం పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ అయిందని తెలిపారు. మహిళా మండలి అధ్యక్షురాలు రామలక్ష్మి మాట్లాడుతూ ప్రేమ పేరుతో మోసం చేసి పది సంవత్సరాలుగా సరితను పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేసిన కార్యదర్శి ఆర్నకొండ శంకర్ ను వదిలిపెట్టమని ఒక గ్రామానికి కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న శంకర్ గ్రామానికి న్యాయం చేస్తాడని నిలదీశారు. శంకర్పై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి ఉద్యోగం నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. లేనియెడల జిల్లాలోని మహిళా సంఘాల అందరితో కలిసి ఆందోళన కార్యక్రమాలను చేస్తామని రామలక్ష్మి తెలిపారు.

## పాఠశాల పిల్లలకు నోట్ బుక్కులు పంపిణీ



కాల్వశ్రీరాంపూర్,జూన్ 27 మనం న్యూస్ ః కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ఎల్లమ్మగుడి వైపున గల ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం మాజీ ఎంపీటీసీ,తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ జనగామ రవి దంపతులు బాల బాలికలకు రూ.2,100 విలువైన రాత పుస్తకాలను నోట్ బుక్కులు పంపిణీ చేశారు. పాఠశాల పిల్లలకు మిఠాయిలను అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ ఎస్సీకాలనీలో ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సకల సౌకర్యాలతో పాటు,డిజిటల్ పరికరాలతో అనుభవంతో,అంకిత భావం కలిగిన ఉపాధ్యాయునీ,ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందిస్తున్నారన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య ప్రత్యేక చొరవ తీసుకొని పాఠశాల అభివృద్ధికి పిల్లల సర్వతోముభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారని,ఈ సందర్భంగా వారి సేవలను ఆయన కొనియాడారు.డ్యూయల్ డె స్కు,పచ్చని చెట్లు,ఆకర్షనీయమైన తరగతి గదులతో పాఠశాలను అందంగా తయారు చేశారన్నారు. కాల్వశ్రీరాంపూర్ గ్రామంలోని పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఎల్లమ్మగుడి వైపున గల ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించి గుణాత్మక విద్యతోపాటు సకల సౌకర్యాల పొందాలని ఆయన కోరారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ కష్టపడి సంపాదించిన డబ్బును వృథా చేసుకోకూడదని,పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని ఆయన పిల్లాల తల్లిదండ్రులను కోరారు.ఈ సందర్భంగా పాఠశాల పిల్లలకు రాత పుస్తకాలు అందజేసిన డాక్టర్ జనగామ రవిని ఈర్ల సమ్మయ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి జనగామ రవి దంపతులు,వార్డు సభ్యులు దంతనపల్లి సుమలత,రాజేందర్,వడ్లూరి రాజేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయునులు ఎడ్ల విజయలక్ష్మి,కర్ర సమత,చెన్నూరి భారతి,పిల్లల తల్లిదండ్రులు, విద్యార్థినీ, విద్యార్థులు,పలువురు పాల్గొన్నారు.

## ఖరీఫ్ రైస్ డెలివరీ వెంటనే ప్రారంభించాలి

**అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణ**



పెద్దపల్లి, జూన్ 27(మనం ప్రతినిధి): జిల్లాలో ఖరీఫ్ పంటకు సంబంధించి రైస్ డెలివరీని వెంటనే ప్రారంభించాలని అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణ అన్నారు. స్థానిక సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం అదనపు కలెక్టర్, సిఎంఆర్ రైస్ డెలివరీపై సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైస్ మిల్లులు పూర్తి సామర్థ్యం మేర నిర్వహించి, రైస్ ఉత్పత్తిలో వేగంపెంచి లక్ష్యం మేరకు సి.ఎం.ఆర్.రైస్ డెలివరీ చేయాలని, వానాకాలం పంటకు సంబంధించిన పెండింగ్ ఉన్న సిఎంఆర్ రైస్ డెలివరీ దిశగా అవసమైన చర్యలు తీసుకోవాలన్నారు. 2023-23వానాకాలం రైస్ డెలివరి సంబంధించి జిల్లాలో 135రైస్ మిల్లులు ఇప్పటి వరకు మిల్లింగ్ ప్రారంభించలేదని, సదరు రైస్ మిల్లులలో వెంటనే మిల్లింగ్ ప్రారంభించి జూలై 1వ తేది నుంచి రైస్ డెలివరి ప్రారంభించాలని అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణ ఆదేశించారు. ఎఫ్.సీ.ఐ వద్ద ఏమైనా సమస్యలుంటే పరిష్కరిస్తామని, రైస్ మిల్లర్లు వెంటనే మిల్లింగ్ ప్రారంభించాలని అదనపు కలెక్టర్ సూచించారు. రైస్ మిల్లర్లు సైతం నిబంధనల మేరకు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రైస్ డెలివరి చేయాలని సూచించారు. ఇప్పటి వరకు మిల్లింగ్ ప్రారంభించని రైస్ మిల్లర్లతో మిల్లుల వారీగా త్వరితగతిన ప్రారంభించి రైస్ డెలివరీ ప్రక్రీయ ప్రారంభించాలని ఆయన ఆదేశించారు. ఈసమావేశంలో పౌరసరఫరాల శాఖ టాస్క్ ఫోర్స్ ఓ.ఎస్.డి ప్రభాకర్, జిల్లా పౌరసరఫరాల అధికారి తోట వెంకటేష్, డిప్యూటీ తహాశీల్దార్లు, మిల్లర్లు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## ప్రధాని ప్రసంగాన్ని వీక్షించిన బిజెపి నాయకులు



మానకొండూరు, జూన్ 27 (మనం న్యూస్): మేరా బూత్ సబ్సే మజ్‌బూత్ కార్యక్రమం సందర్భంగా మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భూపాల్ లో బిజెపి కార్యకర్తలను ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగాన్ని మంగళవారం మానకొండూర్ మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు వీక్షించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు, మండల ఇంచార్జి మాడ వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రసంగం బిజెపి కార్యకర్తల్లో నూతన ఉత్తేజాన్నిచ్చిందన్నారు. బూత్ స్థాయిలో కార్యకర్తలందరూ కష్టపడి అధికారమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు అప్పాని తిరుపతి, ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మియాపురం లక్ష్మణచారి, మండల ప్రధాన కార్యదర్శి సోన్నాకుల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు కత్తి ప్రభాకర్ గౌడ్, కార్యదర్శి రావుల తిరుపతి, నాయకులు భాషాబోయిన ప్రదీప్ యాదవ్, మార్కొండ రమేష్ పటేల్, మాచర్ల కోటేశ్వర్, వ్యాట లక్ష్మారెడ్డి, ఎదులాపురం అశ్వన్ తేజ, రుద్రోజు గణేష్, కొండ్ర వరప్రసాద్,అజయ్, నూనె సంపత్ ,పాల్గొన్నారు.

## ముస్కాన్ పేటలో గడప గడపకు బిజెపి



ఇల్లంతకుంట, జూన్ 27 ( మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం ముస్కాన్ పేటలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మహాజన్ సంపర్క్ అభియాన్ లో భాగంగా గడప గడపకు బిజెపి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మానకొండూరు అసెంబ్లీ నియోజకవర్గ బిజెపి ఇంచార్జి గడ్డం నాగరాజు ముఖ్య అతిథిగా హాజరై ఇంటింటికి తిరిగి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మ్యాకల మల్లేశం, ఇట్టిరెడ్డి లక్ష్మారెడ్డి, కాట్నపల్లి మల్లారెడ్డి, సురవేణి అంజి, పోతరాజు, పరశురాములు, కీర్తి వెంకట్రాజం, పొన్నాల రాజు, కాట్న పెల్లి రోహన్ రెడ్డి, ఎలుక లచ్చయ్య, ఒరగంటి తిరుపతి, సారా శంకరయ్య, మల్లేశం, చంద్రం, బద్దం అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## యస్ఓయఫ్ జికె ఒలంపియాడ్‌లో అల్ఫోర్స్ విద్యార్థుల ప్రతిభ




కరీంనగర్, జూన్ 27 (మనం న్యూస్): ఇటీవల యస్ ఓయఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జికె ఒలంపియాడ్‌లో పాఠశాలకు చెందిన శ్రీవెన్ రెడ్డి, రాజ్ ఆరుష్ పటేల్, ప్రేమ కష్యప్, శ్రీరామోజు లిఖిత్ అనీష్, మహమద్ జోహెబుద్దిన్, రిషింద్ర, ఆధిత్య లింగంపల్లిలు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల ప్రాంగణంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పుష్పగుచ్ఛాలతో పాటు అర్హత పత్రాలను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# బిజెపి కార్యకర్తలు క్రమశిక్షణకు మారుపేరు

### బిజెపి జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి

ఇల్లందకుంట, జూన్ 27 (మనం న్యూస్): ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తలు కలిగిన అతిపెద్ద పార్టీగా పేరుగాంచిన భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు క్రమశిక్షణకు మారుపేరుగా నిలుస్తున్నారని బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. 'మేరా బూత్ సబ్ సే మజ్బూత్ ' కార్యక్రమంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగాన్ని మంగళవారం ఇల్లందకుంట మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ బూత్ కమిటీ లేకపోతే ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి హోదాల్లో బిజెపి ఉండేది కాదన్నారు. బిజెపిలో బూత్ కమిటీకి ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. బిజెపి ప్రభుత్వ ప్రజా సంక్షేమపథకాలను, సుపరిపాలనను , అభివృద్ధిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్లాలని సూచించారు. దేశ హితం కోసం సంకల్పంతో బిజెపి బూత్ కమిటీ సంకల్పంతో పనిచేయాలన్నారు. పోలింగ్ బూత్ కమిటీ నిర్మాణం పటిష్టంగా ఉండి ప్రజలకు మరింత దగ్గర వ్వాలన్నారు. అనునిత్యం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను, ముఖ్య విషయాలను , ప్రగతిని పోలింగ్ బూత్ పరిధిలోని ప్రజలకు వివరించడం, ప్రచారం చేసే బాధ్యత బిజెపి పోలింగ్ బూత్ కమిటీ పై నే ఉందనే విషయం గుర్తుపెట్టుకుని ముందుకు కొనసాగాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో మండల సంస్థాగత ఇంచార్జ్ బింగి కరుణాకర్, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు సంపత్ రావు, మండల ప్రధానకార్యదర్శులు బైరెడ్డి



రమణారెడ్డి, ఆరెల్లి శ్రీనివాస్, కంకణాల రవీందర్ రెడ్డి, శీలం శ్రీనివాస్, మడ్డి శ్రీనివాస్, కందల రాజేందర్,కంకణాల సురేందర్ రెడ్డి, మట్ట పవన్ రెడ్డి, మురహరి గోపాల్ , జంగం సమ్మయ్య,గుర్రాల సధాకర్ రెడ్డి,బండి రాజు,కలాల సంజీవరెడ్డి, తుపాకుల సతీష్, చదువు సాయిరెడ్డి, శ్రీనివాస్, చిప్పతి శ్రీకాంత్,కొక్కుల దేవేందర్,విజయ్ రెడ్డి,మధుకర్ రెడ్డి, రాజు, కమ్మగోని అజయ్, శివ, రవీందర్, స్వామి , మహేందర్ రెడ్డి, సారంగం, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

### ఎసిపి సదయ్య



మంచిర్యాల, జూన్ 27 (మనం న్యూస్): ప్రశాంతమైన వాతావరణంలో పండగలను జరుపుకోవాలని బెల్లంపల్లి ఎసిపి సదయ్య సూచించారు. బక్రీద్, తొలి ఏకాదశి, బోనాల జాతర పండుగ సందర్భంగా ముస్లిం, హిందూ మత పెద్దలతో తాళ్ల గురిజాల పోలీస్ స్టేషన్ ఆవరణలో మంగళవారం శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సదయ్య మాట్లాడుతూ బక్రీద్ సందర్భంగా గోవధ చేయవద్దని, ప్రభుత్వం గోవధ నిషేధించడం జరిగిందని తెలిపారు. గోవధ చేసే వారు, గోవులను అక్రమంగా రవాణా చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరస్పరం అన్ని మతాలను గౌరవించుకుంటూ పండుగను నిర్వహించుకోవాలని, అన్ని కులాల, మతాల పండుగ పర్వదినాలను శాంతియుతంగా ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, మత సామరస్యం గురించి ప్రతి ఒక్కరు పాటుపడాలని తెలిపారు. బక్రీద్, తొలి ఏకాదశి, బోనాల జాతర పండుగలలో సమస్యలు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకొని పటిష్టమైన ఏర్పాట్లు చేస్తామన్నారు. సోషల్ మీడియాలో మత ఘర్షణల ప్రేరేపిత వార్త ఏదైనా వస్తే నమ్మవద్దని తెలిపారు. పుకార్లను సృష్టించి పోస్టులు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో బెల్లంపల్లి రూరల్ సీఐ రాజ్ కుమార్ గౌడ్, బెల్లంపల్లి టౌన్ ఇన్స్పెక్టర్ శంకరయ్య, మత పెద్దలు, ఎస్ఐ లు, తదితరులు పాల్గొన్నారు.

## వాగేశ్వరిలో అలరించిన ఫ్రెషర్స్‌డే వేడుకలు




తిమ్మాపూర్, జూన్ 27 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాల ఇంజనీరింగ్ సిఎస్‌సి విభాగం విద్యార్థులు మంగళవారం నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలు అలరించాయి. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు సంప్రదాయ, మోడ్రన్ డ్రెస్సులను ధరించడం పాటు జూనియర్లు, సీనియర్లు తేడా లేకుండా అందరూ కలిసి చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాగేశ్వరి కళాశాల చైర్మన్ డాక్టర్ గంద్ర శ్రీనివాసరెడ్డి హజరై, మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మంచి ఆశయ సాధనకు పట్టుదలతో కష్టపడి చదివి, ఉత్తమ ఫలితాలను సాధించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. నూతన సాంకేతిక అంశాలను ఎల్లవేళలా నెమరు వేసుకుంటూ సరైన విధంగా ఉపయోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సంయుక్త కార్యదర్శి డాక్టర్ డి. శ్రీనివాస రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్. శ్రీనివాస్, సి.ఎస్.సి విభాగాధిపతి డాక్టర్ ఎన్.చంద్రమౌళి, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవాలి

కరీంనగర్ బ్యూరో, జూన్ 27 (మనం న్యూస్): దివ్యాంగులైన ఓటర్ల కొరకు ఎన్నికల సంఘం మరిన్ని సౌకర్యాలను కల్పించిందని, దానికి అనుగుణంగా దివ్యాంగులైన ఓటర్లు ఫారం –8 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ సూచించారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం దివ్యాంగులైన ఓటర్లకు అనుగుణంగా పోలింగ్ బూత్ ల వద్ద సౌకర్యాలను కల్పించే దిశగా చర్యలను చేపట్టినట్లు తెలిపారు. వికలాంగులైన వారు ఫారం –8 ద్వారా ఎటువంటి ధృవీకరణలను జతచేయాల్సిన అవసరం లేకుండా, వారు వికలాంగులని మార్క్ చేసి ఇచ్చిన చాలని, ఇదివరకే ఓటరు గుర్తింపు కార్డు ఉన్న వారు కుడా ఫామ్–8 ద్వారా ధరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. జిల్లాలో జూన్ 23 నాటికి ఇంటింటి ఓటరు సర్వేను పూర్తిచేసుకోవడం జరిగిందని, జిల్లాలోని అన్ని నియోజక వర్గాల వారిగా కొత్తవారిని ఓటరుగా గుర్తించడం, ఓటరు జాబితా ఫొటోలలో మార్పులు, నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, మార్పు ఇతర సౌకర్యాల కల్పన గురించి జూలై 24 లోగా తెలియజేయాలన్నారు. ఒకచోటు నుండి మరో చోటుకు ఓటు హక్కును బదిలీ చేయాలనుకునే వారు నేరుగా ఫారం సమర్పిస్తే సరిపోతుందని, ఆటోమెటిక్ గా ఇదివరకు ఉన్న ఓటరు గుర్తింపు కార్డు రద్దయి దరఖాస్తు చేసిన స్థానానికి వచ్చేస్తుందని తెలిపారు. రివిజన్ ఆక్టివిటిలో భాగంగా అగస్టు 2 న డ్రాఫ్ట్ ఎలక్ట్రోరల్ ఏర్పాటు చేసిన అదేరోజు నుండి 31 అగస్టు వరకు ఫిర్యాదులను స్వీకరించి సెప్టెంబర్ 22 నాటికి అభ్యంతరాలను తొలగించడం జరుగుతుందని పేర్కొన్నారు. అక్టోబర్ 4 న ఫైనల్ పబ్లికేషన్ ను విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. కలెక్టర్ అంతకుముందు ఈవీఎం గోడౌన్ లో ఎఫ్ ఎల్ సి చెకింగ్ ను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ట్రైని కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, శిక్షణ జాయింట్ కలెక్టర్ నవీన్ నికొలస్, డి ఆర్ డి ఓ శ్రీలత, తహసీల్దార్ సుధాకర్, డిప్యూటీ తహసిల్దార్ తహసీన్, వివిధ పార్టీల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం ప్రారంభం

## మహిళలకు స్వయం ఉపాధి కల్పించడమే లక్ష్యం

### జూలపల్లి జెడ్పిటీసీ బొద్దుల లక్ష్మణ్







పెద్దపల్లి, జూన్ 27(మనం ప్రతినిధి): మహిళలకు స్వయం ఉపాధి కల్పించడమే లక్ష్యమని జూలపల్లి జెడ్పిటీసీ బొద్దుల లక్ష్మణ్ అన్నారు. మంగళవారం జూలపల్లి మండల కేంద్రంలో స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ, పెద్దపల్లి జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి రాంగోపాల్‌రెడ్డిలతో కలిసి జూలపల్లి జెడ్పిటీసీ బొద్దుల లక్ష్మణ్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల లోని మహిళలకు స్వయం ఉపాధి కల్పించడమే ధ్యేయంగా ప్రభుత్వం ద్వారా ఈశిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. ఈజీఎస్‌లో 100రోజులు పనిపూర్తి చేసిన 35మంది మహిళలను గుర్తించి వారికి జ్యూట్ బ్యాగ్‌లు కుట్టడంలో శిక్షణ ఇస్తారని తెలిపారు. ఈశిక్షణ సమయంలో ప్రతి ఒక్కరికి రూ. 272రూపాయలు మరియు భోజన వసతి ఏర్పాటు చేశామని అన్నారు. ఈశిక్షణ 13రోజుల పాటు ఉంటుందని, శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్ ప్రధానం చేస్తామని, వారికి స్వయం ఉపాధికి బ్యాంకు ద్వారాలోను సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్నటువంటి మహిళలకు ఇది మంచి సదావకాశమని రానున్న రోజుల్లో మహిళలు స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా ఎదగాలని జెడ్పిటీసీ బొద్దుల లక్ష్మణ్ ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ మొగురం రమేష్, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు దండే వెంకటేశ్వర్లు, డిఆర్డీఏ ఏపీడి సత్యనారాయణ, ఎస్బిఐ ఆర్సెటీ డైరెక్టర్ సంపత్‌కుమార్, ఎంపిడీవో వేణుగోపాల్‌రావు, ఏపీఓ సదానందం, ట్రైనింగ్ అధికారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## టీఎల్ఎఫ్ భవనాన్ని సమాఖ్యకే అప్పగించాలి

### జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయ లక్ష్మి



జగిత్యాల ప్రతినిధి, జూన్ 27 (మనం న్యూస్): జగిత్యాల పట్టణ మహిళా సమాఖ్య సభ్యుల అభ్యున్నతి కోసం కేటాయించిన భవనాన్ని బాల రక్షక్ సదన్ కు కేటాయించడాన్ని నిరసిస్తూ, జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మీ దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల రక్షక్ సదన్ కు తాము వ్యతిరేకం కాదని, మహిళలకు కేటాయించిన భవనాన్ని మహిళా సమాఖ్య తిరిగి అప్పగించాలని డిమాండ్ చేశారు. బాల్ రక్షక్ సదన్ కోసం నూతన కలెక్టరేట్ భవనంలో గదులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు గిరి నాగభూషణం, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దుర్గయ్య, నక్క జీవన్, కౌన్సిలర్ ఆసియా సుల్తానా, సహారా అన్జుం, మాజీ కౌన్సిలర్ అల్లాల సరితరమేష్, బింగి సుమరవి, పులి సునీత రాము, గాజుల రాజేందర్, మన్సూర్, నేహల్, గుండా మధు, రాజేష్, చాంద్ పాషా, కచ్చు హరీష్, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

మనం కావలెను
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

'మనం' తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

కావలసిన ప్రాంతాలు :

కరీంనగర్ జిల్లా : సైదాపూర్, గంగాధర, గన్నేరువరం, హుజురాబాద్ ఆర్.సి. రామడుగు
పెద్దపల్లి : పెద్దపల్లి టౌన్ & రూరల్, జూలపల్లి, పాలకుర్తి, అంతర్గాం, గోదావరిఖని టౌన్, జ్యోతినగర్, రామగుండం, 8 ఇన్ క్లైయిన్ కాలని, కమాన్‌పూర్
మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
రాజన్న సిరిసిల్ల : వేములవాడ (ఆర్.సి), వేములవాడ టౌన్ & రూరల్, కోనారావుపేట, రుద్రంగి, చందుర్తి, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట.
జగిత్యాల : జగిత్యాల టౌన్ & క్రైమ్, మేడిపెల్లి, కోరుట్ల రూరల్, ఇబ్రహీంపట్నం, గొల్లపల్లి, సారంగాపూర్, మల్యాల, కొడిమ్యాల

మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక
ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
సాయికృష్ణ థియేటర్ ఎదురుగా
భగత్‌నగర్, కరీంనగర్.
పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
సెల్ : 83339 98076